నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
సోమవారం | 10 మార్చి 2025 | పేజీలు 8

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని చంద్రబాబుకు వినతి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రాంతీయ వ్యత్యాసాలు తొలగించి రాష్ట్రంలో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉదయగిరి నియోజకవర్గ వాల్మీకి సాధికారిక కన్వీనర్ చల్లా ప్రసాద్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని 70 ఏళ్లుగా పోరాటాలు చేస్తున్నామన్నారు. బ్రిటీష్ ప్రభుత్వ పాలనలో మద్రాస్ రాజధానిగా ఉన్న సమయంలో రాష్ట్రంలోని వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించారన్నారు. 1956 ఎలాంటి కారణాలు తెలపకుండా ఎస్టీ జాబితా నుంచి అప్పటి ప్రభుత్వం తొలగించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు.

### రోడ్లు వేశారు..
## మార్జిన్లు మరిచారు !




అసలే మెట్ట ప్రాంతం. ఆపై జిల్లా సరిహద్దులో ఉండే మండలం. ఉన్నతాధికారులు అభివృద్ధి పనులు పై పర్యవేక్షణ చాలా తక్కువ. కారణం జిల్లా కేంద్రానికి 80 కిలోమీటర్ల దూరం. ఇంకేముంది అభివృద్ధి పనులు చేపట్టుకున్న కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడానికి ఇది ఒక నిదర్శనం. కోట్లాది రూపాయలు వెచ్చించి సీసీ రోడ్లు నిర్మాణాలు జరిగినప్పటికీ వాటికి మార్జిన్లు మాత్రం మరవడంతో ప్రజలు ఇబ్బందులు పడక తప్పడం లేదు. సంబంధిత అధికారుల కాసుల కక్కుర్తి తోనే ఈ తంతు జరిగి ఉంటదని పలువురు విమర్శిస్తున్నారు. ఈ పరిస్థితి మర్రిపాడు మండలంలో స్పష్టంగా కనిపిస్తోంది. - మర్రిపాడు, మేజర్‌న్యూస్ :

## సేవే వీపీఆర్ ఫౌండేషన్ లక్ష్యం








- కందుకూరు నియోజకవర్గంలో 150 మంది
- దివ్యాంగులకు ట్రై సైకిళ్ల వితరణ
- దివ్యాంగుల కళ్లల్లో సంతోషం.. మదినిండా ఆత్మ విశ్వాసం
- తమకు అండగా నిలబడిన వేమిరెడ్డిపై హర్షాతిరేకాలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

సేవే లక్ష్యంగా ఏర్పడిన వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరో ముఖ్యఘట్టం చోటు చేసుకుంది. కందుకూరు నియోజకవర్గంలోని దాదాపు 150 మంది దివ్యాంగులకు వీపీఆర్ ఫౌండే షన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ సైకిళ్ల అందజేత కార్య క్రమం ఘనంగా సాగింది. ఎంపీ వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కందుకూరు నియోజకవర్గంలోని గుడ్లూరు మండల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మాజీ ఎమ్మెల్యే దివిశివరం తదితరులు హాజరయ్యారు. ట్రై సైకిళ్ల వితరణలో భాగంగా ప్రతి ఒక్కరి వద్దకు వెళ్ళిన ఎంపీ వేమిరెడ్డి.. వారి బాగోగులు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ట్రై సైకిళ్లు ఎలా నడపాలో వారికి వివరించారు. దివ్యాంగుల సంతోషాన్ని ఆయన ప్రత్యక్షంగా చూశారు. ప్రజాసేవ లక్ష్యంగా సాగుతున్న ఆయనకు దివ్యాంగులు సంపూర్ణ ఆశీస్సులు అందించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లా ప్రజల సేవే లక్ష్యంగా -మిగతా 3లో






## యువత కోసం ఉద్యమ బాట

- విద్యార్థులు, నిరుద్యోగులు, తల్లితండ్రులతో కలసి చంద్రబాబు సర్కార్‌పై నిరసన గళం
- 12న యువత పోరు పేరుతో జిల్లా కేంద్రంలో ర్యాలీ, కలెక్టరేట్ ఎదుట ధర్నా
- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వెల్లడి
- జిల్లా పార్టీ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ

2లో

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల్ని చెల్లించకుండా, ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా టీడీపీ కూటమి ప్రభుత్వం విద్యార్థులను చదువులకు దూరం చేయడంతోపాటు నిరుద్యోగులను దగా చేయడంపై వైసీపీ ఉద్యమబాట పట్టనుంది. 12న రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, నిరుద్యోగులతో కలసి పోరుబాట చేపట్టనుంది.

### అంగరంగ వైభవంగా ప్రారంభమైన
## ప్రసన్నుడి బ్రహ్మోత్సవాలు



- 7 రోజులపాటు ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు
- తొలి రోజు వైభవంగా స్వామివారి గిరి ప్రదక్షిణ
- గిరి ప్రదక్షిణలలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే దంపతులు
- గిరి ప్రదక్షిణలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా..
- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు..
- కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి

**బోగోలు, మేజర్‌న్యూస్ :**

సాక్షాత్ నారద మహాముని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామిని ప్రార్థించిన ప్రాంతం జిల్లాలోని బోగోలు మండలం కొండబిట్రగుంట బిలకోట క్షేత్రం. శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం గిరి ప్రదక్షణతో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాలలో తొలి రోజు గిరి ప్రదక్షణ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి దంపతులు, కావలి ఆర్డీవో వంశీకృష్ణ దంపతులు, మాజీ ఏఎంసీ చైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం, కావలి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ అలహరి సుధాకర్, బీజేపీ నెల్లూరు జిల్లా మాజీ అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్ కుమార్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి -మిగతా 3లో

# రైతుల బాధలు పట్టని రాజకీయ పార్టీలు

## కంటితుడుపు చర్యలు కాని పార్టీల వ్యవహార శైలి - చౌకచర్ల గ్రామస్తుల ఆవేదన



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** ఆరుగాలం పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించే విషయంలో వివిధ రాజకీయ పార్టీలు వారి లాభం కోసమే పనిచేస్తున్నాయి తప్ప నిజంగా రైతు బాధలను పట్టించుకోవడంలేదని మండలంలోని చౌకచర్ల గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ప్రస్తుతం రబి వరిసాగు కింద కోతలు సాగుతున్న తరుణంలో ముఖ్యంగా ఎక్కువ మంది రైతులు బిపిటి- 52 04 అనే రకంకు చెందిన ధాన్యాన్ని ఎక్కువగా పండించాలని తెలిపారు. అయితే ఈ విషయంలో ఈ రకానికి చెందిన ధాన్యానికి సరైన మద్దతు ధర లేకపోవడంతో ఇటీవల అధికారులు మిల్లర్లు తీవ్ర కృషిచేసి పుట్టుకు 19720 రూపాయలు మద్దతు ధరను ప్రకటించారు. అయితే ఈ విషయంలో మిల్లర్లకు అధికారులకు మధ్య సమన్వయ లోపం కారణంగా అది నిజంగా రైతుకు అందుతుందో లేదోనని సందిగ్ధంలో ఉన్నామని వారు తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఈ మద్దతు ధర లభిస్తున్నప్పటికీ ఇది చివరి వరకు ఉంటుందన్న నమ్మకం పై రైతులు ఆందోళన చెందుతున్నట్లు వారు తెలిపారు. ఈ విషయంలో జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి రైతులకు ప్రకటించిన మద్దతు ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేసేవిధంగా మిల్లర్లపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. అలాగే ధాన్యం విక్రయించిన 48 గంటల్లోనే రైతుకు నగదును జమ చేస్తామన్న అధికారులు రైతులకు సంతోషకరమైన విషయం తెలిపారని గుర్తు చేశారు. అయితే ఈ నిబంధనలను తూచా తప్పకుండా కిందిస్థాయి అధికారులు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

**ఎవరి దారి వారిదే..**

రైతులకు నిజంగా అండగా నిలబడాలనుకున్న పార్టీలు తమ వెన్నంటూ ఉండి రైతుకు మద్దతు ధర లభించే విధంగా పోరాడుతాయే తప్ప.. ఇలా ఇరు పార్టీలు ఎవరికి వారు ప్రెస్‌మీట్‌లు పెట్టుకుని తిట్టుకోవడం ఏంటని రైతులు ప్రశ్నించారు. ఆయా పార్టీలు వారి పార్టీలను కాపాడుకునేందుకు మాత్రమే రైతులు పక్షాన మాట్లాడుతున్నట్టు కంటితడుపు చర్యలు గానే మాట్లాడుతున్నారు తప్ప, నిజంగా రైతుల కోసం పోరాడుతున్నట్లు ఎక్కడ తమకు కనిపించలేదని తెలిపారు. గత నెల రోజులుగా రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర లభించే విధంగా రైతులంతా అధికారులతో కలిసి నిత్యం సమీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ ఏ రాజకీయ పార్టీ వారు కూడా తమకు అండగా నిలబడలేదని ఆవేదన చెందారు. ఇప్పటికైనా ఆయా రాజకీయ పార్టీలు చిత్తశుద్ధితో రైతుల కోసం పోరాడి వారికి మద్దతు ధర లభించే విధంగా చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో రైతులు అశోక్ రెడ్డి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధారణతప్పనిసరి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** సమాజంలో ద్విచక్ర వాహనచోదకులు హెల్మెట్ తప్ప నిసరిగా ధరిం చాలని తద్వారా రక్షణ పొందాలని లోక్‌అదాలత్ సభ్యులు ఎం.మాలకొండరెడ్డి పేర్కొన్నారు. ఏపీ రాష్ట్ర న్యాయసేవ అధికారిక సంస్థ ఆదే శాల మేరకు మోటారు వాహనాల చట్టం హెల్మెట్ దారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్న సందర్భంగా మాల కొండరెడ్డి మాట్లాడుతూ.. హెల్మెట్లు ద్విచక్ర వాహన చుధకులు వాడ కుండా వాహనాలు నడిపితే వారికి అపరాధ రుసుం కూడా వేస్తారు. కాబట్టి ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకుని ద్విచక్ర వాహన చోదకులు ఈ చట్టాన్ని గౌరవించి హెల్మెట్‌ధారణ తప్పని సరిగా వినియోగించి రక్షణ పొంది కుటుంబాని కి అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రయాణంలో ప్రమాదాలు నుండి రక్షణ పొందా లంటే తప్పనిసరిగా హెల్మెట్‌దారణ కచ్చితంగా అమలు జరపాలని వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

## రోడ్లు వేశారు.. మార్జిన్లు మరిచారు !

### ఇష్టారాజ్యంగా సీసీ రోడ్లు - కమిషన్ల కక్కుర్తితో అధికారులు
### ఇబ్బందుల్లో ప్రజలు - పట్టించుకోని ఉన్నతాధికారులు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని మర్రిపాడు మండలంలో గ్రామాల అభివృద్ధి కోసం సీసీ రోడ్ల నిర్మాణాలు జోరుగా సాగాయి. కోట్లాది రూపాయలు వెచ్చించి కాంట్రాక్టర్లకు అప్పచెప్పారు. దీంతో అధికారులు పర్యవేక్షణ కరువైంది. కేవలం ససివాలయం వద్ద ఉన్నటువంటి సిబ్బంది మాత్రమే నిర్మాణాల అప్పుడు హాజరు కావడంతో వారికి పెద్దగా అవగాహన లేకపోయింది. దీంతో పనులను చేజిక్కించుకున్న కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించి నిర్మాణం జరిపారు. ఆ రోడ్లకు సంబంధించి ఇసుక వ్యవహారంలో కూడా నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. వాగు ఇసుక వాడి నిర్మాణాలు చేపట్టడం జరిగింది. కంకర విషయంలో కూడా ఇలాగే జరిగిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఆ సీసీ రోడ్ల నిర్మాణాలు ఇళ్ళ ముందు కూడా నిర్మించుకోవడం విశేషంగా మారింది. వంకల్లో కూడా నిర్మాణాలు చేపట్టడం విడ్డూరంగా ఉందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇవన్నీ ఎలా ఉండగా అసలు మార్జిన్లు మాత్రం మరవడం ఘోరాతి ఘోరమని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నివాసాల ముందు అడుగు ఎత్తున రహదారులు నిర్మించడంతో వాకిటి గుమ్మాలు కింది స్థాయికి వెళ్ళాయి. దీంతో వర్షాకాలం వస్తే అక్కడ నీరు నిలిచిపోయే అవకాశం ఉంది. దీంతో పడరాని పాట్లు పడతామని తమ గోడును విన్నవించుకుంటున్నారు. అందువలన ఉన్నతాధికారులు నిర్మించిన సీసీ రోడ్ల రహదారులకు మార్జిన్లు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



# యువత కోసం వైసీపీ ఉద్యమ బాట

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల్ని చెల్లించకుండా, ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా టీడీపీ కూటమి ప్రభుత్వం విద్యార్ధులను చదువులకు దూరం చేయడంతో పాటు నిరుద్యోగులను దగా చేస్తోందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ధ్వజమెత్తారు. దీనికి నిరసనగా విద్యార్ధులు, నిరుద్యోగుల కోసం ఉద్యమ బాట పట్టనున్నట్లు చెప్పారు. మార్చి 12వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్ధులు వారి తల్లితండ్రులు, నిరుద్యోగులతో కలసి పోరు బాట చేపడుతున్నామని తెలిపారు. అందులో భాగంగా ఆరోజు బుధవారం ఉదయం 10 గంటలకు నెల్లూరు నగరంలోని వీఆర్సీ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరి కలెక్టరేట్‌కు వెళ్లి అక్కడ నిరసన తెలియజేసి కలెక్టర్‌ను కలసి వినతి పత్రం అందజేయడం జరుగుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ తలపెట్టిన 'యువత పోరు'కు సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్‌ను పలు నియోజక వర్గాల ఇన్‌చార్జిలు, విద్యార్థి సంఘ నాయకులు, పార్టీ నాయకులతో కలసి కాకాణి ఆవిష్కరించారు. ఆదివారం నగరంలోని డైకస్‌రోడ్డులో ఉన్న పార్టీ జిల్లా కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ.. చంద్రబాబు అన్ని రంగాల వారిని మోసం చేసినట్లుగానే విద్యార్ధులను, యువతను కూడా మోసం చేస్తున్నారన్నారు. విద్యార్ధుల తల్లి తండ్రులు కంటతడిపెడుతున్న పరిస్థితులు ఏర్పడిందని చెప్పారు. ఫీజు రియింబర్స్‌మెంట్ లేకపోయేసరికి కళాశాల యాజమాన్యాలు ఫీజు బకాయిలున్నాయని విద్యార్ధులకు హాల్‌టికెట్లు ఇవ్వడం లేదని దీంతో పరీక్షలను రాయనివ్వడం లేదన్నారు. పరీక్షలు రాసిన విద్యార్ధులకు సర్టిఫికేట్లు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయన్నారు. దీంతో విద్యార్ధులు ఇటు పరీక్షలు రాయలేక, అటు ఉన్నత విద్యను అభ్యసించలేక మానసికంగా కుంగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సందర్భాల్లో తల్లితండ్రుల దగ్గర నుంచి అన్ని వర్గాల ప్రజల కోసం వైఎస్సార్‌సీపీ పోరాటం చేయడం జరిగిందన్నరు. రెండు మూడు సందర్భాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలనుకున్నా అప్పటి పరిస్థితులు దృష్ట్యా శాసనమండలి ఎన్నికలు రావడంతో వాయిదా పడిందన్నారు. అయితే ఈలోపు చంద్రబాబు మనసు కరిగి విద్యార్ధులు, యువతపై కనికరిస్తారేమోనను కుంటే ఆయన ఈరోజు నిరంకుశంగా ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. విద్యార్ధులకు విద్యనభ్యసించే అవకాశం లేకుండా చేసేటటువంటి దుర్మార్గమైన పరిపాలన చంద్రబాబుది అని చెప్పారు. విద్యార్ధులు తమ భవిష్యత్తు బాగుండాలన్న ఉద్దేశంతో వారికి విద్యనభ్యసించడంలే ఇబ్బందులు ఉండకూడదని దివంత నేత డాక్టర్ వైఎస్సార్ ఫీజు రియింబర్స్‌మెంట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆతరువాత ఈఫథకాన్ని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎక్కడా ఇబ్బంది లేకుండా కొనసాగించడం జరిగిందన్నారు. ఇదేవిధంగా కొనసాగుతుందని తలచి అనేక మంది విద్యార్ధులు స్కూల్స్‌లో చేరడం జరిగిందన్నారు. అయితే ఎన్నికల సమయంలో ఇంట్లో ఎంత మంది చదువుకుంటే అంత మందికి ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున తల్లికి వందనం కింద నగదు జమ చేస్తానని హామీ ఇచ్చిన చంద్రబాబు తొలి సంవత్సరంలోనే రిక్తహస్తం చూపించారన్నారు. నాడు-నేడు కార్యక్రమాన్ని నీరుగార్చారని, అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి ఫీజు బకాయిలు చెల్లించకుండా అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. భారతదేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా రూ.8వేల కోట్లు ఖర్చుతో ఆంధ్రరాష్ట్రంలో 18మెడికల్ కళాశాలలను తీసుకొస్తే వాటిని ప్రైవేట్ పరం చేయడం, కొన్ని దగ్గర్ల మాకు సీట్లు అవసరం లేదని ఎంసీఐకి రాయడం వంటి దుస్సాహసం ఏ ముఖ్యమంత్రి కానీ, ఏ ప్రభుత్వం కానీ చేయలేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని లేని వారికి నిరుద్యోగ భృతి ద్వారా నెలకు రూ.3 వేలు చొప్పున ఇస్తానని చెప్పి మొండి చెయ్యిచూపించారన్నారు. విద్యార్ధులు, యువకుల జీవితాలతో చంద్రబాబు చెలగాటమాడే విధంగా ప్రవర్తిస్తున్నాడని దుయ్యబట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో చంద్రబాబు దుష్టపరిపాలన కొనసాగుతుందని దీంతో విద్యార్ధులు, వారి తల్లితండ్రులు, యువకులు, నిరుద్యోగుల్లో ఆందోళన ప్రారంభమైందన్నారు. వారందరికి అండగా ఉండి టీడీపీ కూటమి ప్రభుత్వం మెడలు వంచి చంద్రబాబు ద్వారా నిధులు విడుదల చేయించి వారందరికి విద్య సజావుగా సాఫీగా కొనసాగించేవిధంగా అలాగే యువతకు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేవిధంగా ప్రయతించడం లేనిపక్షంలో పోరాడేందుకు వైఎస్సార్‌సీపీ నడుం బిగించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపైన మరింత ఉధృతం చేస్తామని ఇకనైనా చంద్రబాబు తనతపులు తెలుసుకుని విద్యార్ధులు, యువకులతో చెలగాటం ఆడకుండా వారికి చెప్పిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 12న నిర్వహించే యువత పోరు కార్యక్రమానికి జిల్లా నలుమూల నుంచి విద్యార్ధులు, వారి తల్లితండ్రులు, యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైస్సార్‌సీపీ వెంకటగిరి, నెల్లూరు రూరల్ నియోజకవర్గాల ఇన్‌చార్జిలు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఆనం విజయకుమార్‌రెడ్డి, సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఎమ్మెల్సీ మేరిగమురళి, పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఊటుకూరు నాగార్జున, విద్యార్ధి విభాగం జిల్లా అధ్యక్షుడు అశ్రిత్‌రెడ్డి, నాయకులు వెంకటశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# సేవే వీపీఆర్ ఫౌండేషన్ లక్ష్యం





**(మొదటి పేజీ తరువాయి)**

2015లో వీపీఆర్ ఫౌండేషన్ స్థాపించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అనేక గ్రామాలు తిరిగామని, ఆ సమయంలో దివ్యాంగుల అవస్థలను ప్రత్యక్షంగా చూశామన్నారు. ఆ సందర్భంగా దివ్యాంగులకు తప్పకుండా ట్రై సైకిళ్లు అందించాలని నిర్ణయించుకున్నట్టు వెల్లడించారు. అందులో భాగంగా ప్రత్యేక టీం ద్వారా అన్ని నియోజకవర్గాల్లో సర్వే చేయిస్తూ అర్హులైన వారికి ట్రై సైకిళ్లు అందిస్తున్నామన్నారు. కందుకూరు నియోజకవర్గంలో దాదాపు 150 మందికి ట్రై సైకిల్స్ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు తాము సిద్ధంగా ఉంటామని, కందుకూరు ప్రజలకు తప్పకుండా మంచి పాలన అందిస్తామన్నారు. అలాగే దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేలా ఇవి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్వలాభం ఆశించకుండా ఒక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, కందుకూరు నియోజకవర్గంలో ఉన్న దివ్యాంగులకు ట్రై సైకిల్స్ అందించడం శుభ పరిణామమన్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి సేవలను ఆయన కొనియాడారు. జిల్లా వ్యాప్తంగా ఫ్లోరైడ్ నీటితో తీవ్ర ఇబ్బందులు పడు తున్న ప్రజలకు విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విపిఆర్ అమృతధార వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చారన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యారని, ఎంపీ కాకముందు నుంచే అనేక సేవా కార్యక్రమాలు చేశారన్నారు. కందు కూరుపై ఆయన ప్రేమ ఎప్పటికి ఇలాగే ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాకతో టీడీపీ బలం పెరిగిందన్నారు. ఒక మంచి మనిషి సేవా భావం ఉన్న వ్యక్తి జిల్లాకు ఎంపీగా ఉండడం గర్వకారణం అని కొనియాడారు. ఎంపీ వేమిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. రాజకీయాల్లోకి రాక ముందు నుంచి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రజా సేవ చేస్తున్నారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే దివి శివరాం మాట్లాడుతూ.. జిల్లాలో ప్రజాసేవ చేయడంలో వేమిరెడ్డి దంపతులను మించిన వారు లేరన్నారు. రాజకీయాలతో దీనికి సంబంధం లేదని, ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు కందుకూరు ప్రజలకు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి మంచి మనిషిని వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎందుకు వదులుకున్నారో అర్థం కావడం లేదన్నారు. వేమి రెడ్డి సేవలు కందుకూరు నియోజకవర్గం అభివృద్ధికి చాలా అవసరమని, ఈమెట్ట ప్రాంతంలో మరింత మందికి ఉపయోగకర పాలన సాగించాలని కోరారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా బీజేపీ అధ్యక్షులు వంశీ రెడ్డి, టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ హరిబాబు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గుడ్లూరు గ్రామ పార్టీ అధ్యక్షులు వాడి శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ పాలకుర్తి శంకర్ ఎంపిటిసి చెన్నారెడ్డి వరమ్మ, పార్టీ నాయకులు పువ్వాడి వేణు రావూరి వేణు, రాఘవులు, చిత్తారి మల్లికార్జున, పొట్లేళ్ల మురళి, పిడికిటి వెంకటేశ్వర్లు, పార్టీ అధ్యక్షులు, మహిళలు పాల్గొన్నారు.



## కాట్వా ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయినీలకు సత్కారాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాపు ఉపాధ్యాయసంఘం (ఏటికాట్వా) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా పలువురు తమ యూనియన్‌కు చెందిన ఉత్తమ ఉపాధ్యాయినిలను ఘనంగా సన్మానించి మహిళాదినోత్స శుభాకాంక్షలు తెలిపామని ఏపికాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు పేర్కొన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంకు చెందిన బట్టరుశెట్టి మాధవి, అచ్యుత వరలక్ష్మి, కూరాకు విజయ, లక్కాకుల హైమావతి, చవనా సులోచనాలను బట్టరుశెట్టి మాధవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించామ న్నారు. ఆత్మకూరులో ఏపికాట్వా అధ్యక్షుడు కొలగాని పెంచలయ్య, ప్రధాన కార్యదర్శి కొండమూరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయినిలు పి.మణి, తదితరులను, ఉదయగిరిలో కర్తన అరుణ, కావలిలో పలువురు ఉపాధ్యాయినీలను మహిళాదినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానిం చామని సుబ్బారావు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాట్వా జిల్లా అధ్యక్షుడు దోర్నాల వెంకటరామ్మోహన్, జిల్లా గౌరవాధ్యక్షుడు వడ్ల విష్ణుమోహన్, జిల్లా సహాధ్యక్షుడు దర్శి వెంకటేశ్వరరావు, సర్వేపల్లి అధ్యక్షుడు మెరిమిశెట్టి శివశంకర్, గౌరవాధ్యక్షుడు శీలం రమేష్, పెద్ది శ్రీహరి, ఆత్మకూరు అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కొలగాని పెంచలయ్య, కొండమూరు శ్రీనివాసులు, ఆర్థికకార్యదర్శి ఊచా చలపతి, ఉపాధ్యక్షుడు నలిశెట్టి శ్రీనివాసులు, నాయకులు పార్లపల్లి సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు. మహిళాదినోత్సవ స్ఫూర్తితో మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని, ఉపాధ్యాయినిలు మరింతగా భవిష్యత్తులో ఉత్తమ అవార్డులు పొందాలని కమతం సుబ్బారావు ఆకాంక్షించారు. మహిళలను ప్రోత్సహించాలన్న లక్ష్యంగా తాము క్రమం తప్పకుండా ఈకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సుబ్బారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కట్వా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన ప్రసన్నుడి బ్రహ్మోత్సవాలు



**(మొదటి పేజీ తరువాయి)**

ఆశీస్సులు ఎల్లవేళలా నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నానన్నారు. స్వామివారి గిరి ప్రదక్షణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కోలాటం, చిన్నారుల నృత్యాలు, మేళ తాళాలతో స్వామి వారి గుడి చుట్టూ గిరి ప్రదక్షణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. గిరి ప్రదక్షణ కార్యక్రమంలో స్వామివారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులకు అర్చకులు సత్యనారాయణ చార్యులు ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. గిరి ప్రదక్షిణలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని, ఏడు రోజులపాటు జరిగే ప్రసన్న వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలను టీటీడీ వేద పండితుల సూచనలతో ఆగమశాస్త్రం ప్రకారం అత్యంత ఘనంగా వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనతికాలంలోనే 10 కోట్ల రూపాయలతో దేవస్థాన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ బ్రహ్మోత్సవాలకు విచ్చేయు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతినిత్యం శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు. ఈ పూజా కార్యక్రమాలకు వచ్చే భక్తులకు అన్న ప్రసాదం, నైవేద్యాల తోపాటు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశామన్నారు. అత్యంత వైభవంగా కొండ బిట్రగుంట ప్రసన్నుడి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఈ బ్రహ్మోత్సవాలలో పోలీస్ బందోబస్తు, మున్సిపాలిటీ పర్యవేక్షణ, విద్యుత్ అధికారులు సిబ్బంది ప్రతిక్షణం పర్యవేక్షిస్తుంటారని తెలిపారు. భక్తులందరూ కూడా ఆలయ కమిటీ వారికి సహకరించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కలియుగ దైవం శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని స్వామి వారి కృపకు ప్రతి ఒక్కరు పాత్రులు కాగలరని కోరారు.

కార్యక్రమంలో కావలి ఆర్డీవో వంశీకృష్ణ దంపతులు, డీఎస్పీ శ్రీధర్, ఆలయ ఈవో రాధాకృష్ణ, ఆలయ మాజీ చైర్మన్ మాల్యాద్రి, బోగోలు తహసిల్దార్ సురేష్‌బాబు, కావలి జనసేన పార్టీ ఇంచార్జ్ అలహరి సుధాకర్, కావలి టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, బోగోలు మండలం టీడీపీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరావు, సీనియర్ నాయ కులు గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, పొట్లూరి శ్రీనివాసు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, నాయకులు రావి విజయ్ యాదవ్, తిరువీధి ప్రసాద్, చిలకపాటి శ్రీనివాసులు, జలిగర్ల మనోహర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరవ డివిజన్ పప్పుల వీధి పార్కు అభివృద్ధికి శంకుస్థాపన



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని ఆరో డివిజన్ పప్పుల వీధి పార్క్ నందు రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చొరవతో అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఎనిమిది లక్షల రూపాయలతో జిమ్ ఎక్విప్మెంట్, పూల మొక్కలు ఏర్పాటుకు ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ డివిజన్ నాయకులు, బీజేపీ నాయకులు స్థానిక ప్రజలతో కలిసి ఘనంగా అభివృద్ధి కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డివిజన్ యూనిట్ ఇన్‌చార్జ్ దారపునేని శ్రీహరి మాట్లాడుతూ.. నగరంలోని పార్కులను సుందరీకరణగా తీర్చిదిద్దాలని, ఆహ్లాదకర వాతావరణం తీసుకురావాలని పొంగూరు నారాయణ దృఢ సంకల్పంతో ఉన్నారని, తమ డివిజన్ పరిధిలోని పార్క్‌లో జిమ్ ఎక్విప్మెంట్, పూల చెట్లు ఏర్పాటు చేయాలని కోరగా మంత్రి నారాయణ 8లక్షల రూపాయలు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని చెప్పారని, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ మందాడి రామకృష్ణ ఆధ్వర్యంలో పనులు ప్రారంభించడం జరుగుతుందని, ఈ అభివృద్ధి కార్యక్రమానికి నిధులు కేటాయించిన దానికి తమ డివిజన్ ప్రజల తరపున మంత్రికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆరవ డివిజన్ ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రజా చైతన్య యాత్ర సీపీఎం పోరుబాట




**కావలి, మేజర్‌న్యూస్ :** సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రజా సమస్యలపై ప్రజా చైతన్య యాత్రలో ఆదివారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కసాయి వీధిలో జిల్లా సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల అప్పుడు ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు పది నెలలు ఐనప్పటికీ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని పట్టణాలలో చాలామంది పేదలకు ఇళ్ల స్థలాలు, ఇల్లు లేవని పేదలు నివసించే స్థలాలకు పట్టాలు కూడా లేవని అర్హులైన పేదలకు పెన్షన్లు రేషన్ కార్డులు ఇంకా ఇవ్వాల్సి ఉందని అనేక సమస్యలతో పేదలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు నేనున్నానని చెప్పి అధికారం లేక వచ్చిన ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన తరువాత మాది మంచి ప్రభుత్వం అని చెబుతున్నాడు తప్ప సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేదని అంతేకాకుండా అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు చార్జీలు ఒకసారి పెంచి అది చాలాక ఇంధనా సర్దుబాటు చార్జీలు పేరుతో మరొకసారి రెండుసార్లుగా 16వేలకోట్ల రూపాయలు పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని మోపారని ఇది చూస్తుంటే ప్రజలపై భారాలు ఆధానికి లాభాలు చేకూర్చే విధంగా ఉన్నదని కేంద్ర ప్రభుత్వ విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని ఈ విధానాల వలన అన్నిరంగాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కూటమి ప్రభుత్వం ఎన్నికల అప్పుడు ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేయాలని కోరారు. ఈ ప్రజా చేతన్య యాత్రలు పట్టణంలో పది రోజులు జరుగుతాయని ఈ చేతన్య యాత్రల ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరుగుతుందని ప్రభుత్వం ప్రజా సమస్యలను ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు పోరాటలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య సీనియర్ నాయకులు ఎస్.వెంకయ్య, పట్టణ కమిటీ సభ్యులు బి. కృష్ణయ్య, జి.మధుసూదన్ రావు నాయకులు ఎస్కే మస్తాన్, బాబురావు తోపాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్యాం రక్షణ చర్యలు తక్షణమే ప్రారంభించాలి

## బీజేపీ నమామిగంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** శ్రీశైలం ప్లంజిపూల్ ప్రభావం డ్యాం పునాదుల పడే అవకాశం ఉంది. డాం రక్షణ చర్యలు తక్షణమే ప్రారంభించాలని బీజేపీ నమామిగంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీశైలం డ్యాం గేట్ల నుండి నీళ్లు అతి వేగంగా క్రిందపడి పైకి లేచే ప్రాంతం (ప్లంజ్ పూల్) గుంట కాలక్రమైణ పెరిగి పోతూ ఉంది. 1985వ సంవత్సరంలో సర్వే జరిపిన ఇంజనీర్ల బృందం ప్లంజ్ పుల్ గుంట 60 అడుగుల లోతు ఉందని దానిని పూడ్చే చర్యలు చేపట్టాలని కోరారు. 2000 సంవత్సరంలో జాతీయ సముద్ర పరిజ్ఞాన సంస్థ ఈగుంట 75 లోతుకు పెరిగిందని గుర్తించింది. 2001లో సెంట్రల్ వాటర్ కమిషన్ ఈ గుంటను 90 అడుగుల లోతుగా గుర్తించింది. 2009 సంవత్సరంలో శ్రీశైలంకు వచ్చిన భారీ వరద మూలంగా ఈ గుంట 120 మీటర్ల లోతుకు పోయిందని సముద్ర పరిజ్ఞాన సంస్థ గుర్తించింది. 2015, 2017, 2019 సంవత్సరాలలో డ్యామ్ సేఫ్టీ అధికారులు ప్లంజ్ పూల్ గుంట పరిమాణం పెరుగుతుందని గుర్తించారు. 2020 సంవత్సరంలో నేషనల్ డ్యాం సేఫ్టీ ఆర్గనైజేషన్ ఇంజనీర్ పాండ్యన్ ఆధ్వర్యంలో పదిమంది బృందాన్ని అధ్యయనానికి పంపగా ఫ్లంజ్ పూల్‌లో 270 మీటర్ల వెడల్పు 400 మీటర్ల పొడుగు 120 మీటర్ల లోతు గుంట ఏర్పడి ఉందని యుద్ధ ప్రాతిపదికన ఈ గుంటను పూడ్చి వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అందుకు 190 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని పేర్కొన్నారు. ప్రపంచ బ్యాంకు ఈ సమస్యకు 108కోట్ల రూపాయలు ఇచ్చేందుకు ఎన్ఓసి జారీ చేసింది. ప్లం పూల్ మూసివేయక పోతే అసలు డాం క్రింది ఫౌండేషన్ నుండి నీళు ఊటరూపంలో తధానంతరం లీకేజీ రూపంలో బయటకు వచ్చే అవకాశం ఉంది. శ్రీశైలం జలాశయం డాంలో సమస్య జట్టిలం కాకమునుపే యుద్ధ ప్రాతిపదికన నిధులు విడుదల చేసి రక్షణ చర్యలు చేపట్టాలని రమేష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జట్టిలమైన ఈ సమస్య తీవ్రత పట్ల ఇంతవరకు దృష్టి పెట్టకపోవడం ఆందోళన కలిగించే అంశం. 200 కోట్ల రూపాయలతో సరిపోయే సమస్యను వేల కోట్ల రూపాయల సమస్యగా మారేవరకు జాప్యం చేయడం మంచిది కాదు. మే నెలలోపు యుద్ధ ప్రాతిపదికన గుంటను పూడ్చివేయాలని బీజేపీ నమామి గంగే డిమాండ్ చేశారు.

## పదో తరగతి విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఎస్సీ బాలుర, బాలికల, బీసీ బాలికల హాస్టల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు ఆదివారం గూడూరు పట్టణానికి చెందిన సత్యసాయి సేవా సమితి యువజన విభాగం ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు 40 స్టడీ చైర్లు, ప్యాడ్లు, పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ యూత్ కో ఆర్డినేటర్ ఎస్.శ్రీనివాస్, తిరుపతి జిల్లా మహిళా ఆధ్యాత్మిక కో ఆర్డినేటర్ గూడూరు భవాని మాట్లాడుతూ.. ఈనెల 17 నుంచి పదోతరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఆత్మ విశ్వాసం, పాజిటివ్ థింకింగ్‌తో పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షల సమయంలో సరైన ఆహారం, సక్రమైన నిద్రను ఆరోగ్య చిట్కాలను పాటిస్తూ పరీక్షలు బాగా రాయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సమితి కన్వీనర్ కే.దాముప్రతాప్, ప్రభుత్వ టీచర్ ఏ.జ్యోతి, విజ్ఞాన్ కాలేజ్ ప్రిన్సిపాల్ అన్నం సుబ్బారావు, ఆయా హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీగా తిరుపతి



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శిగా మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన మత్స్యకార వైఎస్ఆర్సిపి నాయకుడు బుచ్చింగారి తిరుపతిని ఎన్నుకున్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి వైఎస్ఆర్సిపి నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి తనకి ఈ పదవిని ఇవ్వటం జరిగిందన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తనకు పదవి బాధ్యతలు అప్పజెప్పిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలో వీవిధ వ్యాధులతో బాధపడుతూ చికిత్సపొంది ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న 8మందికి రూ.14,54,785ల చెక్కులను దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామ రామనారాయణ రెడ్డి చేతుల మీదగా అందజేశారు. నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం బాధితులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, టీడీపీ మర్రిపాడు మండల అధ్యక్షులు ఆరికట్ల జనార్ధన్ నాయుడు పాల్గొన్నారు.

## రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శిగా అమర



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు తనకంటూ ఆర్యవైశ్యుల్లో ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్న మాజీ కౌన్సిలర్ అమర యాదగిరి సుబ్బరాయుడు గుప్తాకు వైఎస్ఆర్సిపి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వైఎస్ఆర్‌సిపి వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వైఎస్ఆర్సిపి పార్టీకి అండగా ఉంటూ కార్యకర్తలను బలోపేతం చేసేందుకు ఆర్యవైశ్యులకి అండగా ఉంటూ ఏ సమస్య వచ్చినా నేనున్నాను అని భరోసా కల్పిస్తున్న ముందుకు సాగిపోతున్నారు. అలాగే యాదగిరి మాట్లాడుతూ.. నా మీద నమ్మకం ఉంచి కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఈ పదవికి నాకు వచ్చేందుకు సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పోలీసుల సేవలు వెలకట్టలేనివి



- కోవూరులో పోలీస్ స్టేషన్లో కమాండ్ కంట్రోల్ సెంటర్, షటిల్ కోర్ట్ ప్రారంభోత్సవం
- నేర నియంత్రణలో సీసీ కెమెరాలది కీలక పాత్ర
- వీపీఆర్ మైనింగ్ ఇన్‌ఫ్రా సహకారంతో మూడు పోలీస్ వెహికల్స్ అందజేత
- శిథిలావస్థకు చేరిన కోవూరు పోలీసు స్టేషన్ పునరుద్ధరణకు సహకరిస్తాం
- అరాచక శక్తులను అణిచి వేయండి
- డ్రగ్స్‌ను అరికట్టడంలో పోలీసుల పనితీరు చాలా బావుంది.
- ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నేరాలు చేయాలంటే భయపడేలా అరాచక శక్తులను అణిచి వేయాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు అన్నారు. కోవూరు తహసిల్దార్ కార్యాలయ పరిధిలో ఆదివారం వీపీఆర్ మైనింగ్ ఇన్‌ఫ్రా



సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా ఏర్పాటుచేసిన మూడు పోలీస్ వెహికల్స్‌ను, సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్‌కి వేంరెడ్డి దంపతులు అందించారు. కోవూరు పోలీస్ స్టేషన్లో కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో పాటు షటిల్ కోర్ట్ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి చెందిన వీపీఆర్ మైనింగ్ ఇన్‌ఫ్రా సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్ ద్వారా 3 పోలీసు పెట్రోలింగ్ వాహనాలు, 100 సీసీ కెమెరాలు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్‌కి అందచేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పోలీసు పెట్రోలింగ్ వాహనాలకు సంబంధిన తాళాలు ఎస్పీ కృష్ణ కాంత్ గారికి అందచేయగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పచ్చ జెండా ఊపి పోలీసు పెట్రోలింగ్ వాహనాల ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆధునిక టెక్నాలజి అందుబాటులోనికి వచ్చాక నేరాల నియంత్రణలో పోలీసులు అద్భుత ఫలితాలు సాధిస్తున్నారన్నారు. జిల్లాలో డ్రగ్స్ నివారించడంలో పోలీసుల పనితీరును ఆయన ప్రశంసించారు. చూడడానికి సౌమ్యులుగా వున్న ఎస్పీ కృష్ణకాంత్ నేరాల నియంత్రణలో అసాధ్యులని కొనియాడారు. వీపీఆర్ మైనింగ్ ఇన్‌ఫ్రా సీఎస్ఆర్ నిధుల ద్వారా శిథిలావస్థకు చేరిన కోవూరు పోలీసు స్టేషన్ పునరుద్ధరిస్తామని అందుకు సంబంధించిన డీటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో అరాచక శక్తులు రాజ్యమేలిన కోవూరులో అసాంఘిక శక్తుల ఆగడాలను అరికట్టాలని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్‌ని కోరారు. నేరాల చేయాలంటే భయపడేలా రౌడీ మూకలను ఉక్కుపాదంతో అణచి వేసి కోవూరులో ప్రశాంతత నెలకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్కూళ్ళు, కాలేజీలు, బస్ స్టాండ్ల వద్ద నిఘా పెంచి అసాంఘిక శక్తుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. అవినీతి రహిత, వివాద రహిత కోవూరు సాధన దిశగా పోలీసులు కృషి చేయాలన్నారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్



మాట్లాడుతూ.. వీపీఆర్ మైనింగ్ ఇన్‌ఫ్రా వారి సహకారంతో సమకూర్చిన పెట్రోలింగ్ వాహనాలు, సీసీ కెమెరాల సహాయంతో కోవూరు పరిధిలో నేరాల నియంత్రణకు కృషి చేస్తానన్నారు. క్లిష్టమైన కేసులు ఛేదించడానికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. వీపీఆర్ మైనింగ్ ఇన్‌ఫ్రాను ఆదర్శంగా తీసుకొని కార్పొరేట్ సంస్థలు పోలీసు వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. 3 పోలీసు మొబైల్స్, 100 సీసీ కెమరాలు అందచేసిన వేమిరెడ్డి దంపతులకు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, కోవూరు సర్పంచ్ యాకసిరి విజయ, ఎంపిపి తుమ్మల పార్వతి, బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి సీఎం చంద్రబాబు




- ఆపదలో ఉన్నవారికి చేదోడుగా నిలబడడమే లక్ష్యం
- సీఎంఆర్ఎఫ్ నిధులతో సీఎం చంద్రబాబు ఎంతో మందిని కాపాడుతున్నారు
- ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులు.. కష్టాలలో వున్న ప్రజలను ఆదుకోవడంలో కూటమి యొక్క నిబద్ధతకు నిదర్శనమన్నారు వేమిరెడ్డి దంపతులు. కోవూరు తహసీల్దారు కార్యాలయ ఆవరణలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరు నియోజకవర్గ పరిధిలోని 60 మందికి 71లక్షల 40వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. మెరుగైన వైద్య అవసరాలకు పేదరికం అడ్డు కాకూడదన్న ఆశయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎంఆర్ఎఫ్ నిధుల ద్వారా వేలాది కుటుంబాలను ఆదుకుంటున్నారన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అన్నారు. అనారోగ్య బారిన పడి ఆర్థికంగా చితికి పోయి




కష్టాలలో వున్న కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ సహాయం కొండంత అండ నిలుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చినప్పటి నుంచి కోవూరు నియోజకవర్గంలో 1కోటి నలభై లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఇచ్చి ఆదుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డి, కోవూరు సర్పంచ్ యాకసిరి విజయ, ఎంపిపి తుమ్మల పార్వతి, వేగూరు సర్పంచ్ అమరావతి, టిడిపి సీనియర్ నాయకులు చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, ఇంతా మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రజా చైతన్య యాత్ర : సీపీఎం, సీపీఐ



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బిట్రగుంటలో ఖాళీగా ఉన్న వందలాది ఎకరాల రైల్వే స్థలంలో రైల్వే యూనిట్‌ను ఏర్పాటు చేయాలని బోగోలు మండల సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని బోగోలు సీపీఎం పార్టీ నాయకులు ఆదివారం తాళ్లూరు, ఏపీ కండ్రిగ, చెంచులక్ష్మి పురం, ఏనుగుల బావి, కోవూరుపల్లి, కడనూతల, తెల్లగుంట, విశ్వనాథ రావుపేట బోగోలు గ్రామాల్లో ఆదివారం నిర్వహించారు. బోగోలు బజారు లోనీ అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య, మండల సిఐటియు కార్యదర్శి చల్ల నరహరిలు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడంలో విఫలమయ్యాయని, సామాన్య ప్రజలు బ్రతకలేని పరిస్థితికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చాయని తెలిపారు. రైతులు పండించిన ధాన్యానికి సరైన గిట్టుబాటు ధర ప్రకటించి ధాన్యాన్ని ప్రభుత్వమే తీసుకోవాలని, పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించాలని, ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలను నివారించాలని, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం బ్యాంకుల ద్వారా మహిళలకు అందించాలని తెలిపారు. బిట్రగుంటల ఖాళీగా ఉన్న వందల ఎకరాల రైల్వే స్థలాన్ని రైల్వే పరంగా అభివృద్ధి చేయడం వల్ల బోగోలు మండలంలో నిరుద్యోగ సమస్య తీరుతుందని తెలిపారు. బోగోలు మండలంలోని సుందరగిరి వారి కండ్రిక వద్ద ఏర్పాటు చేసిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులను పూర్తిచేసి మండల ప్రజలకు మంచినీటిని అందించాలని కోరారు. పలు పంచాయతీలలో కనీసం వారానికి ఒకసారి కూడా మురుగు కాలువలు శుభ్రం చేయకుండా ఉండడంతో దోమల వ్యాప్తి అధికమవుతుందని దాని ద్వారా దోమలతో అనేక వ్యాధులు ప్రబలి ప్రజలు ఇబ్బందులక గురవుతున్నారని, వెంటనే పరిశుద్ధ పనులు జరిగేలా చూడాలని తెలిపారు.

# అమరావతి పాఠశాలలో చిల్డ్రన్ టాలెంట్ డే, గ్రాడ్యుయేషన్ డే




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అమరావతి పాఠశాలలో నేడు ఈ-డాక్ సంస్థ వారి సహకారంతో 1వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థుల చిల్డ్రన్స్ టాలెంట్ డే, 5వ తరగతి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న ప్రతిభ, నైపుణ్యాలను వెలికి తీసి వారికి గుర్తింపు తేవడం ద్వారా వారు గొప్ప స్థానాలకి ఎదుగుతారు. స్కిల్ బేస్డ్ లెర్నింగ్ ద్వారా విద్యార్థులు అతి కష్టమైన విషయాలను కూడా సులభంగా అర్థం చేసుకోగలరు. బోధనలో విద్యార్థులను భాగస్వామ్యం చేయడం ద్వారా వారిలో దాగియున్న శక్తులు వెలికి వస్తాయి. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను వారు ఏం చేస్తున్నారన్నది నిరంతరం గమనిస్తూ, ఉపాధ్యాయుల సమన్వయంతో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలి.

ఈ సందర్భంగా కరస్పాండెంట్ కే.సురేష్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తమ పాఠశాల నిరంతరం ముందుంటుందని, అందులో భాగంగానే ఈ-డాక్ వారి సహకారంతో స్కిల్ బేస్డ్ లెర్నింగ్ ప్రోగ్రాంను అనుసరిస్తున్నామని అన్నారు. అనంతరం 5వ తరగతి నుండి 6వ తరగతికు వచ్చు విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ గ్రాడ్యుయేషన్ డ్రెస్‌లో తమ పిల్లలను చూసుకొని తల్లిదండ్రులు మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు అందర్నీ ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ఈ-డాక్ ప్రతినిధులు వరలక్ష్మి, అభిశాంత్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆనం సమక్షంలో వైసీపీలోకి భారీగా చేరికలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గం సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి నాయకత్వం మీద నమ్మకంతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి 35వ డివిజన్ నాయకులు, యువకులు, కార్యకర్తలు చేరడం జరిగింది. నెల్లూరు రూరల్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్తగా ఆనం విజయకుమార్ రెడ్డి వచ్చిన తరువాత నెల్లూరు రూరల్ నాయకుల్లో కార్యకర్తల్లో ఒక ఉత్సాహం, ఒక నమ్మకం కల్గిన భరోసా వచ్చింది. నెల్లూరు రూరల్ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి నెల్లూరు రూరల్ ప్రజల్లో ఒక ధైర్యం నింపి ప్రతి ఒక్కరికి కొండంత అండగా ఉంటూ అధికార పార్టీ వాళ్ళ వల్ల కార్యకర్తలకి గాని నాయకులకి గాని ఎటువంటి ఇబ్బందులు వచ్చినా ఏ సమస్యా వచ్చినా నేను మీకు అండగా ఉన్నానని కొండంత అండగా భరోసా ఇస్తూ నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరినీ కలుపు గోలుగా కలుపు కొనిపోతూ స్నేహపూర్వకంగా ఆప్యాయంగా పలకరిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ పార్టీ కోసం మంచి టీమ్ వర్క్ చేయిస్తున్న విధానం నచ్చి ఆనం విజయకుమార్ రెడ్డి మీద నమ్మకంతో ఇష్టంతో వారి నివాసం నందు రూరల్ నియోజకవర్గం 35వ డివిజన్ యువ నాయకులు యాకసిరి రంజిత్ కిరణ్ ఆధ్వర్యంలో 200 మంది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. రూరల్ నియోజకవర్గం సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి ఈరోజు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న అందరికి ఆప్యాయంగా కండువా కప్పి నెల్లూరు రూరల్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి సాధరంగా ప్రేమగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో 37వ డివిజన్ కార్పోరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్, మాజీ కార్పోరేటర్ నెల్లూరు మదన్ మోహన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రావు శ్రీనివాసరావు (ఆర్ఎస్ఆర్), ఐరెడ్డి సుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, మస్తాన్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, ఆది రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, మురళి యాదవ్, రజాక్ భాయ్, ముజఫర్, జాకీర్, చంద్రశేఖర్, శ్యామ్ సింగ్, చంద్రారెడ్డి, సుకుమార్ రెడ్డి, విజయ్, వెంకట రమణయ్య, శివప్రసాద్, మదన్, పౌల్, ప్రవీణ్ రెడ్డి, సతీష్, చంద్ర మౌళి, వినోద్ రెడ్డి, విజయ్, మల్లి, కృష్ణ, రోహిత్, విష్ణు, గడి కుమారి, 35వ డివిజన్ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ అనుబంధ విభాగ అధ్యక్షులు, మున్సిపల్ డివిజన్ల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జిలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మవార్లను దర్శించుకున్న న్యాయమూర్తి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలో వెలసి ఉన్న ప్రసిద్ధి చెందిన శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానాన్ని సందర్శించిననెల్లూరు జిల్లా మొదటి అదనపు సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఎస్.శ్రీనివాస్ దంపతులు ఆదివారం శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అతిధులు ఆలయ ప్రదక్షిణం చేసి శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు అతిధిలు గోత్రనామములతో శ్రీ మల్లికార్జున స్వామి వారికి సహస్ర నామార్చన పూజ, శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ఖడ్గమాల పూజ శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అష్టోత్తరశత నామార్చన పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అతిధులను శేషవస్త్రంతో సత్కరించి, ప్రసాదములు వేదాశీర్వచనం అందజేశారు.

## 2వరోజు కొనసాగిన సీపీఎం ప్రజా చైతన్య యాత్ర




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** సీపీఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా చైతన్య యాత్రలు నెల్లూరు రూరల్ మండలంలోని దొంతాలి గ్రామంలో రెండవ రోజు కొనసాగినవి. ఈ సందర్భంగా గ్రామంలో హరిజనవాడలోకి వచ్చే సిమెంట్ రోడ్డు, హరిజనవాడలోని రైతులకు సంబంధించిన భూ సమస్య, పొదలకూరు రోడ్డు నుంచి గ్రామంలోకి వచ్చే తారు రోడ్డులను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, మండల కార్యదర్శి పి. జనార్ధనలు మాట్లాడుతూ.. సిమెంట్ రోడ్డు కిరువైపుల వెడల్పు చేసి గ్రావెల్ తొలాల నీ, రైతులకు సంబంధించిన సమస్యలనునెల్లూరు రూరల్ ఆర్ఐ పరిశీలించి న్యాయం చేయాలని, తారు రోడ్డును వెంటనే పూర్తి చేసి రాకపోకలకు ఆటంకం లేకుండా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ సభ్యులు అట్లా అనిల్, జానా లక్ష్మీ ప్రసాద్, శ్రీపతి వెంకయ్య గుడి రవీంద్ర, గుంటి నాగరాజు, శ్రీపతి దయాకర్ పసల వెంకటరమణయ్య, శ్రీపతి వెంకట శేషయ్య, కోటపూడి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## రంగడి బ్రహ్మోత్సవాల అంకురార్పణ





**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకులపేట లో వేంచేసి యున్న శ్రీ తల్పగిరి రంగనాధ స్వామి వారి దేవస్థానం నందు మార్చి 9వ తేది నుండి మొదలై మార్చి 20 వరకు బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిగునున్నాయి. ఆదివారం అంకురార్పణ కార్యక్రమంలో భాగంగా పుణ్యాహవాచనం, విస్వక్సేనారాదన, మృత్ సంగ్రహణ, స్వామి వారికి ఉత్సవమూర్తులకు రక్షాబంధనం, సోమ కుంభ ప్రతిష్ట, గరుడ ధ్వజ పర్తిష్ట, అంకురార్పణ హెూమం, మొదలు కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగింది. ఉభయకర్తలుగా ఆనం గోపాల కృష్ణారెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంకు కార్యనిర్వహణాధికారి శ్రీ ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, దేవస్థాన సిబ్బంది, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# సీపీఎం ప్రజా చైతన్య యాత్రలు





**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలో ఆది వారం ఉదయం సీపీఎం నెల్లూరు నగర కమిటీ పలు వార్డులలో ప్రజా చైతన్య యాత్రలు నిర్వహించారు. సామాన్య, పేద, మధ్య తరగతి నివసించే మెజారిటీ ప్రాంతాలలో ఇళ్లకు పట్టాలు లేవు అని రిజిస్ట్రేషన్ సౌకర్యం లేదు అని బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలు నివసించే ప్రాంతాలపై ప్రభుత్వాలు పాలకుల నిర్లక్ష్య వైఖరి విడనాడాలని సీపీఎం నాయకులు తెలిపారు. అన్ని ప్రాంతాలలో ఇళ్లకు, స్థలాలకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి పట్టాలు ఇచ్చేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తాం అని సీపీఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న ప్రజా చైతన్య యాత్రలలో భాగంగా 11వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్లో ప్రజా చైతన్య యాత్రల కార్యక్రమాన్ని ఇంటింటికి తిరుగుతూ నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి మీ సమస్యలు వివరించండని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రజలను కలిసిన సందర్భంలో, మా సమస్యలు పరిష్కారం కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు తెలియజేస్తున్నారని ప్రజా చైతన్య యాత్రలో కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) నాయకులు తెలిపారు. తొలుతగా ఎన్టీఆర్ నగర్ 3జెండాల సెంటర్ నుండి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి.సూర్య నారాయణ, నగర కమిటీ సభ్యులు ఆవుల పెంచలయ్య మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలోని 11వ డివిజన్ ప్రాంతంలో ఎన్టీఆర్ నగర్, రాయపుపాలెం, పల్లెపాలెం మొదలగు ప్రాంతాలలో నేటికీ ఇళ్లకు ఇళ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ పట్టాలు లేకపోవడం పాలకుల నిర్లక్ష్య పని తీరుకు నిదర్శనమని అన్నారు. నెల్లూరు నగరంలో పేదలు, సామాన్య మధ్య తరగతి ప్రజల నివసించే మెజారిటీ ప్రాంతాలలో ఇదే పరిస్థితి నెలకొని ఉందని తెలిపారు. సామాన్య మధ్యతరగతి బలహీన వర్గాల ప్రజల పట్ల పాలకుల వివక్ష నిర్లక్ష్య ధోరణికి ఇది ప్రత్యక్ష నిదర్శనమన్నారు. రేషన్ కార్డులు పింఛన్లు ఇళ్ల స్థలాలు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అన్నారు. ఎన్టీఆర్ నగర్ హైవే నుండి వచ్చే జంక్షన్ వద్ద అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనేక రోడ్లపై కల్వర్టులో చిన్నవి కావడం వల్ల డ్రైనేజీ సమస్య తీవ్రంగా నెలకొని ఉన్నదని కల్వర్టుల పునర్నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు. తగినంత పారిశుద్ధ్య సిబ్బంది లేకపోవడం వల్ల దోమలు స్వైర విహారం చేస్తున్నాయని, చిన్న సమస్యలు పరిష్కారం గాక ప్రజలు సచివాలయాలు అధికారుల చుట్టూ తిరిగి విసిగి వేసారి ఉన్నారని తెలిపారు. తక్షణమే ప్రజా సమస్యల పరిష్కా రానికి తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజా చైతన్య యాత్రల సందర్భంగా వచ్చిన సమస్యలపై ప్రజలను కదిలించి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ శాఖ కార్యద ర్శులు గోతం మురళి, ఆదిలక్ష్మి మట్టిపాటి శ్రీనివాసులు, ఎం.అశోక్, స్థానిక నాయకులు టి. నారాయణ, మల్లికార్జున, బాబు, శ్రీనివాసులు, కొండయ్య, కత్తి చిన్న తదితరులు పాల్గొన్నారు.

# హామీలను నెరవేర్చేదిశగా కూటమిప్రభుత్వం అడుగులు : మంత్రి ఆనం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పేదల సంక్షేమం, అన్నిప్రాంతాల అభివృద్ధి, అన్నివర్గాల సంక్షేమం సంకల్పంగా, ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్నిహామీలను అమలు చేయాలన్న లక్ష్యంగా తమ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆత్మకూరు శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయశాకా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన తమ క్యాంప్ కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గస్థాయి తెలుగుదేశం సమన్వయకమిటీ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్నిమండలాల తెలుగుదేశం నాయకులు, ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. పేదలకు ఎలాంటి కష్టంరాకూడదన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం వివిద రకాల సంక్షేమ ఫలాలను అందిస్తుందన్నారు. గత ప్రభుత్వం మిగిల్చిన అప్పులను చెల్లిస్తూనే తామిచ్చిన ప్రతి హామీని నెరవేర్చేదిశగా ప్రభుత్వం ప్రయాణిస్తుందని మంత్రి ఆనం పేర్కొన్నారు. ఇప్పటికే ఎన్టీయార్‌భరోసా పెన్షన్లు మూడునుండి నాలుగువేలకు పెంచి పంపిణీ చేస్తున్నామని, మహిళలకు ఉచితంగా 3వంటగ్యాస్ సిలిండర్లను అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం కేంద్ర ఆర్థికసంఘ నిధులను పంచాయతీలకు ఇవ్వకుండా పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిన దశనుండి 15వ ఆర్థికసంఘ నిధులను నేరుగా పంచాయతీలకే పంపిన ప్రభుత్వం తమదని రామనారాయణరెడ్డి వెల్లడించారు. తల్లికివందనం పథకం ద్వారా బడికెళ్ళే ప్రతి బిడ్డకు 15వేల రూపాయలవంతున కుటుంబంలోని బిడ్డలందరికీ అందిస్తామని ఆయన తెలిపారు. రైతులకు అన్నదాతసుఖీభవ పేరుతో 20వేల రూపాయలను మూడు విడతలుగా అందిస్తామని పేర్కొన్నారు. అప్పులకుప్పగా మారిన రాష్ట్రాన్ని ఆర్థికంగా గాడినపెడుతూ ఒక్కొక్క హామీని క్రమక్రమంగా నెరవేరుస్తున్నామని మంత్రి వివరించారు. ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల సహకారంతో పోలవరం ప్రాజెక్టును పూర్తిచేస్తామన్నారు. రాజధాని అమరావతి నిర్మాణం ప్రారంభమైందని, కళకళలాడే రోజులు వస్తున్నాయన్నారు. శాసనసభకు గౌరవమివ్వని, ప్రజాతీర్పుకు తిలోదకాలిస్తూ ప్రజాస్వామ్య విలువలకు పాతర వేసిన ప్రతిపక్షాన్ని ప్రజలు శాశ్వతంగా బహిష్కరిస్తాని ఆయన పేర్కొన్నారు. శాసనసభకు హాజరు కాకుండా పత్రికాసమావేశాలద్వారా ప్రశ్నిస్తూ శాసనసభద్వారా సమాధానం చెప్పమని కోరడం విడ్డూరంగా ఉందని, ప్రజలతీర్పును అవహేళన చేయడమేనని ఆనం పేర్కొన్నారు. ఈ విధమైన వింతపోకడలను అప్రజాస్వామిక విధానాలను విడనాడాలని ఆయన ప్రతిపక్షానికి సూచించారు. ఈసమావేశంలో ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల తెలుగుదేశం నాయకులు, ప్రజాప్రతి నిధులు పులిమి శైలజారెడ్డి, దావా పెంచలరావు, తుమ్మల చంద్రారెడ్డి, మెటుకూరు ధనుంజయరెడ్డి, వేలూరు కేశవచౌదరి, తాళ్ళూరు గిరి నాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, పుట్టం బ్రహ్మానందరెడ్డి, కిలారి సుబ్ర హ్మణ్యం నాయుడు, సుంకరపెంచల చౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, గోపారం వెంకటరమణమ్మ, కేతా వేణుగోపాల్‌రెడ్డి, షేక్ సర్దార్, సూరా భాస్కరరెడ్డి, కొప్పోలు రమాదేవి, షేక్ మహబూబ్‌బాషా, గంధళ్ళ వేణు, పొడమేకల పెంచలయ్యయాదవ్, దగ్గుమాటి శివకోటారెడ్డి, షేక్ గౌస్‌బాషా, మాదాల మస్తాన్‌నాయుడు, మాదాల శ్రీనివాసులునాయుడు, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, మునగపాటి సునీతా సుబ్బరాజు, గుండ్లపల్లి శ్రీనివాసయాదవ్, అబ్బూరు రమేష్‌నాయుడు, రావి లక్ష్మినరసారెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్తకు అండగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఇటీవల అగ్ని ప్రమాదం జరిగి ల్యాండ్రి బండిని కోల్పోయిన 3వ డివిజన్ వైసీపీ కార్యకర్త ధోబి ప్రసాద్‌కి ఆదివారం వైసీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అండగానిలిచి నూతన ల్యాండ్రీ బండిని అందజేశారు. నూతన ల్యాండ్రీ బండిని అందుకున్న ప్రసాద్ చంద్రశేఖర్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రసాద్ తిరిగి తన వృత్తిని కొనసాగించుకుంటూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా కుటుంబ పోషణ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## దాంశెట్టి సుధీర్ నాయుడుకి వైసీపీలో కీలక పదవి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణానికి చెందిన దామిశెట్టి సుధీర్ నాయుడుకు వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఇంటలెక్చువల్స్ ఫామ్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో దామిశెట్టి సుధీర్ నాయుడు వైఎస్ఆర్సిపి నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా, నెల్లూరు జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్‌గా, జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ డైరెక్టర్గా పనిచేశారు. దశాబ్దాల కాలంగా రాజకీయాల్లో వారి కుటుంబం ఉంటూ ప్రజల మందనలు పొందుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ రాజకీయాల్లో తనకంటూ ఒక మంచి గుర్తింపు ఉందని గతంలో వారి తల్లి శాంతమ్మ కావలి మండల ఎంపీపీగా మరియు జడ్పిటిసిగా పనిచేశారు. అలాగే వారి తండ్రి కావలి మున్సిపల్ కౌన్సిలర్గా వారి బాబాయ్ దామిశెట్టి పూర్ణయ్య ఎంపీపీగా, అదేవిధంగా మరొక బాబాయ్ జిల్లా డీసీఎం ఎస్ డైరెక్టర్‌గా పనిచేయడం జరిగింది. ఇన్ని బాధ్యతలు ఈ కుటుంబం నిర్వహించడం, అలాగే వారి కుటుంబంలో సుధీర్ నాయుడు కు ఎలక బాధ్యతలు అప్పగించడం పార్టీకి ఎంతో ఉపయోగపడుతుందని పార్టీ అభిమానులు, నాయకులు అభిప్రాయ పడుతున్నారు.

### మహా ధర్నాకు వెళ్లకుండా..

## పోలీసులు నోటీసులు జారీ



**కావలి, మేజర్‌న్యూస్ :** ఏపీ రైతు వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో గుంటూరులో స్టేట్ అగ్రికల్చర్ కమిషనర్ రేట్లో తలపెట్టిన మహా ధర్నాకు వెళ్లేందుకు అనుమతులు లేవని కావలి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పోలీసులు అరెస్టు అరెస్టు నోటీసులు జారీ చేయడం అక్రమమని రైతాంగ ఉద్యమాన్ని ఆపలేమని ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు బలిజేపల్లె వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు తీవ్రంగా ఖండించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు పని దినాలు పెంచాలని, అర్హత కలిగిన రైతులకు లోను మంజూరు చేయాలని, రైతుల కవులు రైతులకు, వ్యవసాయ కార్మికుల, రుణమాఫీ చేసి కేరళ తరహా రుణ విమోచన చట్టం తీసుకొచ్చి ఆత్మహత్యల నుండి రైతన్న రక్షించాలని వారు తెలిపారు. మిర్చి కింటాకు 20వేలు నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని, 60 సంవత్సరాలు నిండిన రైతులకు, వ్యవసాయ కార్మికులకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

# కూటమి ప్రభుత్వం.. చేతల ప్రభుత్వం

- త్వరలోనే జిల్లావ్యాప్తంగా మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయిస్తాం
- జీకేఎన్ కాలువ వెడల్పు బాధ్యత తీసుకుంటా : ఎంపీ వేమిరెడ్డి
- మంచి మనసున్న వ్యక్తి మనకు ఎంపీగా ఉండటం అదృష్టం
- కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గంలో అన్ని విధాలా అభివృద్ధి
- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం : ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వం అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. కందుకూరు నియోజకవర్గం గుడ్లూరులో ఆదివారం టిడిపి, జనసేన బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, నెల్లూరు పార్లమెంటు పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్‌కి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం వేదిక పైన స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ.. ఎంపీగా నన్ను, ఎమ్మెల్యేగా నాగేశ్వరరావు గారిని గెలిపించిన తర్వాత ఒక్కసారైనా వచ్చి, నాయకులను, కార్యకర్తలను చూడాలన్న కోరికతో ఈ సమావేశం ఆత్మీయ సమావేశం పెట్టడం జరిగిందన్నారు. త్వరలో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇలాంటి ఆత్మీయ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు కోరినట్లుగా గొట్టిపాటి కొండప నాయుడు కెనాల్ వెడల్పు చేసి రాళ్లపాడు ప్రాజెక్టుకు నీరు వచ్చే బాధ్యతను తాను తీసుకుంటానని ఎంపీ భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలోని కొన్ని గ్రామాల వారు వాటర్ ప్లాంట్ కావాలని కోరారని, కచ్చితంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసే బాధ్యతను వీపీఆర్ ఫౌండేషన్ తీసుకుంటుందని, త్వరలో ఒక టీం గ్రామాల్లో పర్యటించి వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటారని చెప్పారు. అనంతరం వాటి పర్యవేక్షణ బాధ్యతను కూడా ఫౌండేషన్ ద్వారా చూసుకుంటామని ఎంపీ తెలిపారు. మార్చి 23న ఆత్మకూరులో కూటమి నాయకుల ఆత్మీయ సమావేశం, ట్రై సైకిళ్ల పంపిణీ నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని, అప్పుడే ప్రభుత్వం బాగుంటుందన్నారు. నాయకులు, కార్యకర్తల ఐకమత్యమే ప్రభుత్వానికి బలమన్నారు. సూపర్-6 పథకాలను అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని వివరించారు. కోవూరు నియోజకవర్గంలో మహిళలకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించామని, త్వరలోనే అన్ని నియోజకవర్గాల్లో మహిళలకు క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. క్యాన్సర్ రహిత జిల్లాకు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రకటించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. టిడిపి, జనసేన, బిజెపి నాయకుల కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మన నియోజకవర్గంలో ఎన్నికలకు ముందు ప్రజలకు ఏవైతే హామీలు చెప్పామో అవి నెరవేర్చి ప్రజల మనసులు గెలవాలని ఒక ఆలోచనతో ఈరోజు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. గత ప్రభుత్వం చేసిన విధ్వంసం నుంచి పాలనను గాడిలో పెట్టి, ప్రజలకు సుపరిపాలన అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్, కేంద్ర ప్రభుత్వ పెద్దల సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని, ముఖ్యంగా నియోజకవర్గంలో బిపిసిఎల్ పరిశ్రమ ఏర్పాటు ద్వారా నిరుద్యోగులుగా ఉన్న యువతీ యువకులకు తప్పకుండా ఉపాధి లభిస్తుందని చెప్పారు. కందుకూరు నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతమని, నియోజకవర్గంలో చాలా ప్రాంతాల్లో రాళ్లపాడు ప్రాజెక్టు ద్వారానే మంచినీటి సరఫరా జరుగుతుందన్నారు. కానీ ప్రస్తుతం రాళ్లపాడు ప్రాజెక్టులో 12 అడుగుల మేర నీరు ఉందని, రాబోయే వేసవి కాలంలో నియోజకవర్గంలో నీటి ఇబ్బందులు లేకుండా జీకేఎన్ కాలువ వెడల్పు చేసి త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎమ్మెల్యే.. ఎంపీకి విజ్ఞప్తి కోరారు. నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. తెలుగుదేశం జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కృషి చేశారని తెలిపారు. అధికారంలోకి వచ్చాక కూటమి ధర్మాన్ని పాటిస్తూ అందరి సహకారంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడపటానికి కృషి చేస్తామని తెలిపారు. క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సు ద్వారా మహిళలకు ప్రత్యేక పరీక్షలు చేయించారని గుర్తు చేశారు. ఇలాంటి వ్యక్తి టీడీపీలో ఉండటం గర్వించదగ్గ విషయమన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ పరిశ్రమలను తరిమేస్తే.. సీఎం చంద్రబాబు కంపెనీలు తీసుకువస్తున్నారన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతున్నారని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శివరాం మాట్లాడుతూ.. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని, రాష్ట్ర ప్రజలు రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపించగల ఏకైక నాయకుడు నారా చంద్రబాబునాయుడుని నమ్మి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించాలని, వారి నమ్మకానికి తగ్గట్లుగా రాష్ట్రంలో పరిపాలన జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా కందుకూరు మాజీ మున్సిపల్ చైర్మన్ బూర్సు మాలకొండయ్య.. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు వంశీ రెడ్డి, టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ హరిబాబు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గుడ్లూరు గ్రామ పార్టీ అధ్యక్షులు వాడి శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ పాలకుర్తి శంకర్ ఎంపిటిసి చెన్నారెడ్డి వరమ్మ, పార్టీ నాయకులు పువ్వాడి వేణు రావూరి వేణు, రాఘవులు, పిడికిటి వెంకటేశ్వర్లు రాష్ట్ర, పార్లమెంటు, నియోజకవర్గ అనుబంధ సంఘాల నాయకులు అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.










# ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరు నియోజకవర్గంలోని 2మంది అనారోగ్య బాధిత కుటుంబాలకు 48లక్షలా60వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి ఆనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిద రకాల వ్యాధులకు వైద్యం చేయించుకోలేక ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి తన సహాయనిధుల నుండి నిధులను మంజూరు చేశారన్నారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరినీ దుకోవాలన్న ఉద్దేశ్యంతోనే ప్రజాసంక్షేమకార్యక్రమాలు కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఆత్మకూరు మండలానికి చెందిన ముగ్గురికి 2,81,850 రూపాయలు, సంగం మండలంలోని ముగ్గురికి 4,49,003రూపాయలు, మర్రిపాడు మండలంలోని 8 కుటుంబాలకు 14,54,785రూపాయలు, ఏఎస్‌పేట మండలంలోని నాలుగు కుటుంబాలకు 3,64,244రూపాయలు, అనంత సాగరం మండలంలోని ఒక్క కుటుంబానికి 4,19,571రూపాయలు, చేజర్ల మండలంలోని ఐదుకుటుంబాలకు 10,68,676రూపాయలు సిఎం సహాయ నిధి చెక్కులను అందజేశామని మంత్రి రామనారాయణరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల తెలుగుదేశం నాయకులు, ప్రజాప్రతినిధులు పులిమి శైలజారెడ్డి, దావా పెంచలరావు, తుమ్మల చంద్రారెడ్డి, మెటుకూరు ధనుంజయరెడ్డి, వేలూరు కేశవచౌదరి, తాళ్ళూరు గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, పుట్టం బ్రహ్మానందరెడ్డి, కిలారి సుబ్రహ్మణ్యం నాయుడు, సుంకరపెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, గోపారం వెంకటరమణమ్మ, కేతా వేణుగోపాల్‌రెడ్డి, షేక్ సర్దార్, సూరా భాస్కరరెడ్డి, కొప్పోలు రమాదేవి, షేక్ మహబూబ్‌బాషా, గంధళ్ళ వేణు, పొడమేకల పెంచలయ్యయాదవ్, దగ్గుమాటి శివకోటారెడ్డి,షేక్ గౌస్‌బాషా, మాదాల మస్తాన్‌నాయుడు, మాదాల శ్రీనివాసులునాయుడు, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, మునగపాటి సునీతాసుబ్బరాజు, గుండ్లపల్లి శ్రీనివాసయాదవ్, అబ్బూరు రమేష్‌నాయుడు, రావి లక్ష్మినరసారెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాట్వా ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయినీలకు సత్కారాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాపు ఉపాధ్యాయసంఘం (ఏటికాట్వా) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా పలువురు తమ యూనియన్‌కు చెందిన ఉత్తమ ఉపాధ్యాయినిలను ఘనంగా సన్మానించి మహిళాదినోత్స శుభాకాంక్షలు తెలిపామని ఏపికాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు పేర్కొన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంకు చెందిన బట్టరుశెట్టి మాధవి, అచ్యుత వరలక్ష్మి, కూరాకు విజయ, లక్కాకుల హైమావతి, చవనా సులోచనాలను బట్టరుశెట్టి మాధవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించామన్నారు. ఆత్మకూరులో ఏపికాట్వా అధ్యక్షుడు కొలగాని పెంచలయ్య, ప్రధాన కార్యదర్శి కొండమూరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయినిలు పి.మణి, తదితరులను, ఉదయగిరిలో కర్తన అరుణ, కావలిలో పలువురు ఉపాధ్యాయినీలను మహిళాదినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించామని సుబ్బారావు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాట్వా జిల్లా అధ్యక్షుడు దోర్నాల వెంకటరామ్మోహన్, జిల్లా గౌరవాధ్యక్షుడు వడ్ల విష్ణుమోహన్, జిల్లా సహాధ్యక్షుడు దర్శి వెంకటేశ్వరరావు, సర్వేపల్లి అధ్యక్షుడు మెరిమిశెట్టి శివశంకర్, గౌరవాధ్యక్షుడు శీలం రమేష్, పెద్ది శ్రీహరి, ఆత్మకూరు అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కొలగాని పెంచలయ్య, కొండమూరు శ్రీనివాసులు, ఆర్థికకార్యదర్శి ఊచా చలపతి, ఉపాధ్యక్షుడు నలిశెట్టి శ్రీనివాసులు, నాయకులు పార్లపల్లి సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు. మహిళాదినోత్సవ స్ఫూర్తితో మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని, ఉపాధ్యాయినిలు మరింతగా భవిష్యత్తులో ఉత్తమ అవార్డులు పొందాలని కమతం సుబ్బారావు ఆకాంక్షించారు. మహిళలను ప్రోత్సహించాలన్న లక్ష్యంగా తాము క్రమం తప్పకుండా ఈకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సుబ్బారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కట్వా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధారణతప్పనిసరి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** సమాజంలో ద్విచక్ర వాహనచోదకులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తద్వారా రక్షణ పొందాలని లోక్‌అదాలత్ సభ్యులు ఎం.మాలకొండరెడ్డి పేర్కొన్నారు. ఏపీ రాష్ట్ర న్యాయసేవ అధికారిక సంస్థ ఆదేశాల మేరకు మోటారు వాహనాల చట్టం హెల్మెట్ దారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా మాలకొండరెడ్డి మాట్లాడుతూ.. హెల్మెట్లు ద్విచక్ర వాహన చుధకులు వాడకుండా వాహనాలు నడిపితే వారికి అపరాధ రుసుము కూడా వేస్తారు. కాబట్టి ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకుని ద్విచక్ర వాహన చోదకులు ఈ చట్టాన్ని గౌరవించి హెల్మెట్ ధారణతప్పనిసరిగా వినియోగించి తాను రక్షణ పొంది కుటుంబానికి అండగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రయాణంలో ప్రమాదాలు నుండి రక్షణ పొందాలి అంటే తప్పనిసరిగా హెల్మెట్ దారణ కచ్చితంగా అమలు జరపాలని ద్విచక్ర వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

# ఉద్యమానికి ఊపిరినిచ్చింది

## జిల్లా సాధన సమితి అధ్యక్షుడు డాక్టర్ వేణుగోపాల్




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిని రెవెన్యూ డివిజన్ చేసేందుకు పరిశీలన చేస్తున్నామని రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ శాసన మండలిలో ప్రకటించడం జిల్లా సాధన ఉద్యమానికి ఊపిరినిచ్చిందని సాదన సమితి అధ్యక్షుడు డాక్టర్ కె.వేణుగోపాల్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక శ్రీచైతన్య ఐటీఐ కళాశాలలో విలేఖరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమరా వతినే రాజధాని చేయాలని రైతులు 1631 రోజులపాటు ఉద్యమం చేసి విజయం సాధించారన్నారు. తాము మెట్ట ప్రాంతమైన ఉదయగిరిని జిల్లా చేయాలని 2,372 రోజులుగా ఉద్యమం చేస్తున్నామన్నారు. జిల్లా సాదన కోసం ర్యాలీలు, అవగాహన సదస్సులు, రచ్చబండ కార్యక్రమాలు, పోస్టు కార్డు ఉద్యమం చేపట్టడంతోపాటు రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులు, ఉన్నతాధి కారులకు వినతులు అందజేశామన్నారు. తాము చేసిన ఉద్యమ ఫలితంగా ఉదయగిరి రెవెన్యూ డివిజన్ చేసేందుకు ప్రభుత్వం పరిశీలన చేస్తుండడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, ఇది తొలి విజయంగా భావిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపామన్నారు. అన్నిరంగాల్లో వెనుకబడిన ఉదయగిరిని జిల్లా చేయాలని అసెంబ్లీలో మీ గళాన్ని వినిపించాలని ఎమ్మెల్యేను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. జిల్లా ఉద్యమానికి పార్టీలకతీతంగా స్రీలు, మేదావులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు, శ్రామికులు, కర్ష కులు, యువత, ఉద్యోగులు అధికసంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు షేక్ దస్తగిరి అహ్మద్, షేక్ బాదరాబాషా, గాజులపల్లి రామిరెడ్డి ఏడుకొండలు, ఖాదర్ బాషా, పణిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల ఆందోళనకు అడుగడుగునా ఆటంకాలు

## ఛలో విజయవాడ నేడే

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సిఐటియు ఆధ్వర్యంలోని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనా కార్యకమం నిర్వహించతలపెట్టగా ప్రభుత్వం నుండి అడుగడునా ఆటకంకాలు కల్గిస్తున్నారు. తమ న్యాయమైన కోర్కెలు ఆమోదించాలని, కనీసవేతనాలు ప్రకటించాలని, సమస్యలు పరిష్కరించాలంటూ యూనియన్ రాష్ట్ర కమిటీ సోమవారం ఛలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఆమేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలనుండి అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు విజయవాడకు తరలివెళ్ళి అక్కడ దర్నా నిర్వహించి తమ డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేయాలని నిర్ణయించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు అంగన్‌వాడీలకు శుభవార్త ప్రకటిస్తామని చెప్పిన ప్రభుత్వం కనీసవేతనాల విషయం లేకుండా గతంలో ఇచ్చిన హామీలమేరకు గ్రాట్యుటి మాత్రమే ప్రకటించారు. దాంతో అప్పటివరకు ఛలోవిజయవాడ నిర్వహిద్దామా వద్దా అన్న మీమాంసలో ఉన్న యూనియన్ ఆదివారం తప్పకుండా ఆందోళనా కార్యక్రమం నిర్వహించేలా నిర్ణయించుకున్నారు. దాంతో ప్రభుత్వం ఎలాగైనా ఈ కార్యక్రమాన్ని భగ్నం చేయాలన్న పట్టుదలకు వచ్చేసింది. అందులోభాగంగాతొలుతగా ఐసిడిఎస్ అధికారులకు తగిన ఆదేశాలిచ్చి సోమవారం అంగన్‌వాడీలకు శిక్షణాకార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించేలా నిర్ణయించారు. ఆమేరకు ఐసిడిఎస్ అధికారులు సోమవారం సమావేశం ఉంటుందని, తప్పకుండా అంగన్‌వాడీలు హాజరుకావాలని తీవ్రంగా వత్తిడితెస్తున్నారు. దాంతోపాటు పోలీసులు ఎక్కడికక్కడ అంగన్‌వాడీలు విజయవాడకు తరలివెళ్ళకుండేలా అడ్డుకోవాలని ప్రభుత్వం సూచించింది. దాంతో పోలీస్ అధికారులు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్‌యూనియన్ నాయకులు, కార్యకర్తలపై నిఘా ఉంచారు. నాయకుల వద్దకు వెళ్ళి విజయవాడకు వెళ్ళరాదని, రకరకాలుగా చెబుతుండడంతోపాటు గృహనిర్బంధం, బైండోవర్ అరెస్టులు చేయాల్సి ఉంటుందని కూడా హెచ్చరిస్తున్నారు. ఆత్మకూరు ప్రాంతంలో అటు ఐసిడిఎస్ అధికారులు, ఇటు పోలీసులు ఛలోవిజయవాడను విఫలం చేసే పనిలో ఉన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు సుప్రీమ్‌కోర్టు ఆదేశాలమేరకు కనీసవేతనాలు చల్లించాలని అనాదిగా వారు సిఐటియు ఆధ్వర్యంలో తమ యూనియన్ ద్వారా కోరుతూనే ఉన్నారు. ఉద్యోగాలను రెగ్యులర్‌చేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ పెంచాలని, అన్నియాప్‌లను ఒకటిగా చేయాలని, తదితర అనేక డిమాండ్లతో ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన ప్రదర్శనలు తదితర కార్యక్రమాలు నిర్వహించి గత ఏడాది వైసిపి ప్రభుత్వ హయాంలో 42రోజులపాటు విధులకు హాజరుకాకుండా నిరవధిక సమ్మె చేశారు. అప్పట్లో ప్రభుత్వం వారి సమ్మెను అణగదొక్కేందుకు సచివాలయ సిబ్బంది ద్వారా అంగన్‌వాడీకేంద్రాల తాళాలు పగులగొట్టించి వారిచేత కేంద్రాలను నిర్వహించాలని చూశారు. షోకాజ్ నోటీసులిచ్చారు. ఉద్యోగులా ఊడబెరికి కొత్తవారిని నియమించేలా నోటిఫికేషన్లకు సిద్ధమయ్యారు. 43వరోజు అప్పటి పాలకులు యూనియన్ నాయకులతో చర్చలు జరిపి కొన్నిహామీవ్వగా సమ్మె విరమణ అయింది. కాగా ఆ సమ్మె సమయంలో తెలుగుదేశం నాయకులు అంగన్‌వాడీల ఉద్యమ శిబిరాలవద్దకు వచ్చి వారి కోర్కెలు న్యాయమైనవని, వైసిపి ప్రభుత్వం వారికి అన్యాయం చేస్తుందని, తాము అధికారంలోకి వస్తే న్యాయం చేస్తామని హామీలిచ్చారు. తీరా అధికారంలోకి వచ్చి ఏడాదికావస్తుండగా కనీసవేతనాల విషయం పట్టించుకోలేదని ఆయూనియన్ మళ్ళీ ఆందోళనకు సిద్ధమైంది. కాగా ఏదేని హామీ ఇచ్చి ప్రకటనచేయకపోగా ఆందోళనకు ఆటంకాలు కల్పించేందుకు ప్రభుత్వం యత్నిస్తుండడం విచారకరమని వారంతా ఆవేదనతో చెబుతున్నారు. మరి సోమవారం విజయవాడలో కార్యక్రమం జరుగుతుందా, ఏమేరకు జరుగుతుంది, ప్రభుత్వం స్పందించి ఏదేని ప్రకటన చేస్తుందా అనేది చూడాలి.